
శ్రీ భ్రమరాంబికా అష్టకమ్

శ్రీరస్తు


(రవి సుధాకర.....)

శుభమస్తు





అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ భ్రమరాంబిక అష్టకమ్

01. రవి సుధాకర వహ్ని లోచన రత్న కుండల భూషిణీ
ప్రవిమలంబుగ మమ్మునేలిన భక్తజన చింతామణీ।
అవని జనులకు కొంగు బంగారైన దైవశిఖామణీ
శివుని పట్టపురాణి గుణమణి శ్రీగిరి భ్రమరాంబికా॥

02. కలియుగంబున మానవులకును కల్పతరువై యుండవా
వెల(యుగను)యగును శ్రీ (గిరి)శిఖరమందున విభవమై విలసిల్లవా।
ఆలసింపక భక్తవరులకు అష్ట సంపద లీయావా
జిలుగు కుంకుమ కాంతిరే(కుల)ఖల శ్రీగిరి భ్రమరాంబికా॥

03. అంగ వంగ కళింగ కాశ్మీరాంధ్ర దేశములందునన్
పొంగుచును వరహాట(ల) కొంకణ (పుణ్య)భూములయందునన్।
రంగుగా కర్ణాట (మగధ)రాట మరాఠ దేశములందునన్
శృం(ఖలా)గినీ దేశముల వెలసిన శ్రీ గిరిభ్రమరాంబికా॥

04. అక్షయంబుగా కాశిలోపల అన్నపూర్ణ భవానివై
సాక్షిగణపతి క(గ)న్న తల్లివి సద్గుణావతి శాంభవి।
మోక్ష మొసగెడు కనకదుర్గవు మూలకారణ శక్తివి
శిక్షజేతువు ఘోర భవముల శ్రీగిరి భ్రమరాంబికా॥

05. ఉగ్రలోచన నట(వర)వధూమణి కొ(యొ)ప్పు గల్గిన భామినీ
విగ్రహంబుల కెల్ల ఘనమై వెలయు శోభన కారిణీ।
అగ్రపీఠమునందు వెలసిన ఆగమార్థ విచారిణీ
శ్రీఘ్ర(మేకని)ముగను వరము లిత్తువు శ్రీగిరి భ్రమరాంబికా॥

06. నిగమగోచర నీలకుండలి నిర్మలాంగి నిరంజనీ
మిగుల చక్కని పుష్పకోమలి మీననేత్ర దయానిధీ।
జగతిలోన ప్రసిద్ధికెక్కిన చంద్రముఖి సీమంతినీ
చిగురుటాకులవంటి పెదవుల శ్రీ గిరి భ్రమరాంబికా॥

07. సోమశేఖర పల్లవాధ(ధి)రి సుందరీమణీ ధీమణీ
కోమలాంగి కృపాపయోనిధి కుటిలకుంతల యోగినీ।
నా మనంబున బా(పా)యకుండు(ను)ము నగకులేశుని నందినీ
సీమలోన ప్రసిద్ధికెక్కిన శ్రీగిరి భ్రమరాంబికా॥

08. భూతనాథుని వామభాగము పొందుగా చేకొంటివి(వా)
ఖ్యాతిగను శ్రీశైలమున విఖ్యాతిగా నెలకొంటివి(వా)।
పాతకంబుల పా(బా)ఱద్రోలుచు భక్తులను చేకొంటి(వి)వా
శ్వేతగిరిపై (వెలసినట్టియు)నుండి వెలసిన శ్రీ గిరి భ్రమరాంబికా॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

09. వెల్లివిరిసెను నీ ప్రభావము (ఎల్లవెలసిన నీదు భావము)
విష్ణులోకము నందున(నా)
పల్లవించెను నీదు భావము (పల్లవించును నీప్రభావము)
బ్రహ్మలోకము నందున(నా)।
తెల్లముగ కైలాసమందున మూడు(నెల్ల)లోకము లందున(నా)
చెల్లునమ్మతి త్రిలోక(వాసిని)పావని శ్రీ గిరి భ్రమరాంబికా॥

10. తరుణి శ్రీ గిరి మల్లికార్జున దైవరాయల భామినీ
కరుణతో మమ్మేలు మె(యె)ప్పుడు కల్పవృక్షము భంగినీ।
వరుసతో నీ అ(య)ష్టకంబును వ్రాసి చదివిన వారికి
సిరుల నిచ్చెద వెల్లకాలము శ్రీ గిరి భ్రమరాంబికా॥

– – ఇతి " శ్రీ భ్రమరాంబిక అష్టకమ్ " సంపూర్ణమ్ – –

– – – === – – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)

Kiron Type Institute